

హైదరాబాద్ వార్త

# అక్టోబరు 25న అలయ్ బలయ్



అలయ్ బలయ్ ఫౌండేషన్ ట్రస్టీల సమావేశంలో ప్రసంగిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** ఈ ఏడాది అలయ్ బలయ్-2023 కార్యక్రమాన్ని అక్టోబరు 25న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఇర్వహించబోతున్నట్లు అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి తెలిపారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సమక్షంలో రామ్‌నగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఫౌండేషన్‌ట్రస్టీల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించడం జరిగిందని వివరించారు. గత 18ఏళ్ళుగా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని, తెలంగాణకు సంబంధించి వంటకాలుంటాయన్నారు. సమావేశంలో ట్రస్టీలు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌ఎన్. గౌతమ్‌రావు, బి.జనార్దన్‌రెడ్డి, డాక్టర్‌ఎం.సత్యంయాదవ్, ఆర్.ప్రవీన్‌కుమార్, బి.శ్యామ్‌సుందర్ గౌడ్, రామచంద్ర, మల్లేష్, ఫౌండేషన్ అధికాప్రతినిధి కట్టమల్లేష్ తదితరులు పాల్గొన్నారు. పండుగంటే..ఆనందం ఒక చోట కలిసి ఆనందంగా ఉండడం...యోగక్షేమాలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో బండారు దత్తాత్రేయ కొన్ని ఏళ్ళుగా అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత అలయ్‌బలయ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి చైర్‌పర్సన్‌గా ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మిలను నియమించిన విషయం తెలిసిందే.

# ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందజేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

**మంత్రి శ్రీనివాస్ యాదవ్**



చర్లపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తున్న మంత్రి శ్రీనివాస్ యాదవ్

**కుషాయిగూడ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** లబ్ధిదారుడికి ఒక్క రూపాయి భారం పడకుండా ఉచితంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను అందజేసిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందని సినిమా ఫొటోగ్రఫీ, మత్స్య పాడిపరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్ల పల్లిలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం చర్లపల్లి, అహ్మద్ గూడ, శ్రీరాంనగర్‌లలో నిర్మించిన వెయ్యి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఉప్పల్, మల్కాజ్‌గిరి నియోజక వర్గాలకు చెందిన లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. అంతకుముందు ఇండ్ల కేటాయింపు కోసం ర్యాండో మైజేషన్ పద్ధతిలో ఆన్ లైన్ డ్రా నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల సొంత ఇంటి కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ పేదలు సంతోషంగా జీవించాలనే సిఎం ఆదేశాలమేరకు నగరంలో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఈ ఇండ్లను అర్హులైన వారిని గుర్తించి దశలవారీగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా అందజేసిన దాఖలాలు ఇప్పటివరకు దేశంలో ఎక్కడా లేవన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పైఅంతస్తులోకి వెళ్లేవారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా లిఫ్టలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ, లిఫ్ట్ నిర్వహణ కోసం ప్రజలపై ఎలాంటి భారం పడకూడదనే ఆలోచనతోనే షాప్‌లను నిర్మించడం జరిగిందని, ఈ షాప్‌ల ద్వారా వచ్చే అద్దెను నిర్వహణ కోసం వినియోగించుకోవాలని వివరించారు. పేదల కోసమే తమ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుపై కొన్నిపార్టీల నాయకులు డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. ఎంతో పారదర్శకంగా రాజకీయ జోక్యం లేకుండా పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కానీ కొందరు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలను పట్టించుకోవద్దని, అందరికి ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు. కంటివెలుగు కార్యక్రమం చేపట్టి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులు ఉచితంగా అందించిన విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇచ్చే పెన్షన్‌ను రూ. 2016 పెంచి వారి గౌరవాన్ని పెంచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ ఉప్పల అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, , ఆర్డీఓ రాజీవ్ కుమార్, జోనల్ కమిషనర్ పంకజ, డీసీ ముకుందరెడ్డి, హౌసింగ్ ఈఈ వెంకటదాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రసాబాసగా రెండోవిడత 'డబుల్ ఇళ్ల పంపిణీ'

- కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయంటూ దరఖాస్తుదారుల ఆందోళన
- ఇళ్లు ఉన్నవారికే మళ్లీ కేటాయించారని ఆరోపణ
- పలు ప్రాంతాల్లో స్థానికులకే కేటాయించాలని నిరసనలు
- రెండో విడతలో 13,300 మందికి పట్టాలు అందజేసిన మంత్రులు

**హైదరాబాద్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** గ్రేటర్ వ్యాప్తంగా గురువారం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ రసాభాసగా జరిగింది. జిహెచ్‌ఎంసి పరిధిలోని 24 నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేశారు.ఇప్పటికే మొదటివిడతలో 11,700 ఇళ్లను పంపిణీ చేయగా, గురువారం రెండో విడతలో భాగంగా 13,300 ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. కుత్బుల్లాపూర్‌లోని దుండిగల్‌లో 2వేల 100 మంది లబ్ధిదారులకు మంత్రి కేటీఆర్ పట్టాలు అందించగా.. ఉప్పల్ నియోజవకర్గంలో చర్లపల్లిలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పంపిణీ చేశారు. అలాగే పటాన్‌చెర్వుపరిధిలోని కొల్లూరులో మంత్రి హరీష్‌రావు లబ్ధిదారులకు ఇండ్లు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పలువురు దరఖాస్తుదారులు ఆందోళన చేపట్టారు. ఇండ్ల ఎంపికలో తమకు అన్యాయం జరిగిందని కేవలం అధికార పార్టీ కార్యకర్తలకే ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఈనేపథ్యంలో దుండిగల్‌లో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసే ప్రాంగణానికి చాలామంది చేరుకోగా..పోలీసులు వారిని వెనక్కి పంపించారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అలాగే హయత్‌నగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. స్థానికులకు కాకుండా ఓల్డ్‌సిటీకి చెందిన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయిస్తున్నారని బాధితులతో కలిసి బిజెపి నేతలు ఆందోళన చేపట్టారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నేతలు అక్కడి చేరుకుని స్థానికులతో కలిసి ధర్నాకు దిగారు. దీంతో డబుల్ ఇళ్ల వద్దకు వెళ్లకుండా వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గం మన్సాన్‌పల్లిలో స్థానిక ప్రజలు రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించే సమయంలో స్థానిక ప్రజలతో కలిసి వివిద పార్టీల నాయకులు ఆందోళనకు దిగారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కేటాయిస్తున్నారని..ఏళ్లుగా ఇక్కడ నివసించేవారికి ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇలా పలు ప్రాంతాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీ పాదర్శకంగా జరగలేదంటూ ఆరోపనలు వెళులవెత్తాయి. ఇండ్లకోసం 7లక్షలమంది దరఖాస్తుదారులు అప్లై చేసుకోగా 95వేలమంది లబ్ధిదారులను ప్రభుత్వం గుర్తించింది. కేవలం 13శాతం మందికి మాత్రమే డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**డబుల్‌బెడ్‌రూం ఇళ్లపై మంత్రి కెటిఆర్‌కు రాజాసింగ్ కౌంటర్..**

డబుల్ బెడ్‌రూం ఇళ్లపై మంత్రి కెటిఆర్‌కు రాజాసింగ్ కౌంటర్ ఇచ్చారు. ఈమేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో కెటిఆర్ ఏదేదో మాట్లాడుతున్నాడని తెలంగాణలో ఎంతమందికి ఇళ్లు ఇస్తున్నారో మీకు అసలు తెలుసాఅని కెటిఆర్‌ను ప్రశ్నించారు. 2.16లక్షల ఇళ్లు కట్టినట్లు గూగుల్ ద్వారా తెలిసిందని...కానీ లక్షఇళ్లు కట్టలేదన్నారు. రాష్ట్రంలో 25 లక్షలమందికిపైగా ప్రజలు డబుల్ బెడ్‌రూం ఇండ్లు లేవని దరఖాస్తు చేసుకున్నారనని అందులో ఎంతమందికి కెసిఆర్ ఇండ్లు ఇస్తుందో కెసిఆర్ సర్కార్ చెప్పాలని డిమాండ్ చేశారు.

# డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో భద్రత కట్టుదిట్టం

**లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకే ప్రవేశం**

**సామాన్య ప్రజల్ని అనుమతించని అధికారులు**

**ప్రతిపక్ష పార్టీల నాయకుల ముందస్తు అరెస్ట్‌లు**



పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు

**దుండిగల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వివిధపార్టీల నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో రెండు రోజులుగా నిరసనలు తెలియజేస్తున్న నేపథ్యంలో గురువారం నిర్వహించిన రెండవ విడుత డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. నిరసన సెగలను అరికట్టడానికి ప్రతిపక్ష పార్టీల నాయకులను ముందస్తూ అరెస్ట్‌లు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి దుండిగల్‌లో ఏర్పాటుచేసిన రెండవ విడుత డబుల్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆన్‌లైన్ ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా 1800మంది లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించారు. లబ్ధిదారులకు మంత్రి కెటిఆర్ ఇండ్ల పట్టాలను అందజేశారు. కాగా మొదటి విడుత బహదూర్‌పల్లిలో మంత్రి శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా పంపిణీ జరిగినప్పుడు ధరఖాస్తుదారులు పెద్ద ఎత్తున్న ఆందోళన చేపట్టారు. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, ప్రజాప్రతినిధులు, నాయకులు తమ అనుచరులకు కేటాయించుకున్నట్లు ఆరోపిస్తూ నిరసనలు తెలియజేశారు. మంత్రి సర్దిచెప్పిన వినకుండా ఆందోళన చేయడంతో పోలీసులు రంగప్రవేశం చేసి చెదరగొట్టారు. అటువంటిసంఘటనలకు తావివ్వకుండా అధికారులు ముందుస్తూ చర్యలు చేపట్టారు. కార్యక్రమానికి సనత్‌నగర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మీడియాను మాత్రమే అనుమతించారు. సామాన్య ప్రజలను సమావేశానికి అనుమతించలేదు.అదేవిధంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్, భాజపా పార్టీలకు చెందిన ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తూ అరెస్ట్‌లు చేసి దుండిగల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**అరెస్ట్‌లను ఖండించిన కాంగ్రెస్, బిజెపి నాయకులు...**

డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందస్తూ అరెస్ట్‌లను కాంగ్రెస్, బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇండ్ల పంపిణీలో పారదర్శకతలేదని అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తమ అనుచరులకు, బంధువర్గానికి కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్నప్పుడు అరెస్ట్‌లు ఎందుకని ప్రశ్నించారు. అర్హులైన వారికి కాకుండా అనుచరులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. సమావేశానికి లబ్ధిదారులను మాత్రమే అనుమతించడం ఇందుకు నిదర్శనంగా పేర్కొన్నారు. సభలు సమావేశాలకు వేలాది జనాలను పోగు చేసే అధికార పార్టీ నాయకులు డబుల్ ఇండ్ల పంపిణీకి లబ్ధిదారులను మాత్రమే తరలించారని మండిపడ్డారు. ఇప్పటికైనా అర్హులైన పేదలందరికి ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# కేంద్రం మహిళా బిల్లులో బిసి మహిళా సబ్ కోటాను ప్రకటించాలి



మాట్లాడుతున్న మనిమంజరి ఇతర మహిళా నేతలు

**తార్నాక, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన మహిళా బిల్లులో బీసీ మహిళా సబ్ కోటాను ఎందుకు ప్రకటించలేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మనిమంజరి సాగర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఓ.యులో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో సహచర మహిళా నాయకులతో కలిసి మనిమంజరి మాట్లాడుతూ బీజేపీ బీసీల పట్ల పక్షపాత ధోరణి అవలంభిస్తుందన్నారు. బీసీ సబ్‌కోటా అమలు విషయంలో రాజకీయాలను పక్కనపెట్టి అన్ని పార్టీలు మద్దతు తెలుపాలని కోరారు. పేరుకే మహిళా బిల్లు అని మహిళా బిల్లు చాటున అగ్రవర్ణాల పెత్తనమే మళ్లీ చట్టసభల్లోకి వస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన చోట కుటుంబ వారసత్వ రాజకీయాలు, వారి భర్తలు, కుటుంబ సభ్యులే రాజకీయంగా అధికారంతో చలామణి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా బిల్లుకోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమం ఎంతో దోహదపడిందన్నారు. అందుకు కవితకు కృతజ్ఞతలన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కెటాయించేంత వరకు రాజకీయాలను పక్కన పెట్టి బీసీలందరు ఐక్యం కాలసిన అవసరం ఉందన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కులగణన చేపట్టాలన్నారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్ల స్వర్ణగౌడ్, సమతాయాదవ్, గౌతమి, దేవిక, సరోజిని, పద్మ, రేవతి, గణకుమారి,సరళ, సరోజ తధితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసానికి కళలు క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయి

**బిసి సంక్షేమశాఖ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం**



విజేతలతో బుర్రా వెంకటేశం, దైవజ్ఞశర్మ, శ్రవణ్‌కుమార్, నల్లగిరి తదితరులు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** పిల్లలు కేవలం చదువుతోనే సంపూర్ణ మానవులుగా ఎదుగలేరని, పట్టుదల, లక్ష్యసాధన, ప్రతిభ, మానవత, పోటీతత్వం, చైతన్యాదులను వెలికితీసి అన్నిరంగాల్లో రాణించి అత్యున్నతస్థాయికి చేరుకోవడానికి కావాల్సిన ఆరోగ్యం, మానసిక శారీరక ధృడత్వం, ఉల్లాసం, ఉత్సాహం, వ్యక్తిత్వ వికాసం ఇత్యాదులు కళలు, క్రీడలు అభ్యసించడం సాధ్యపడతాయని తెలంగాణ బిసి సంక్షేమశాఖ ప్రభుత్వ ముఖ్యకార్యదిర్శ బుర్రా వెంకటేశం అన్నారు.తల్లిదండ్రులు పిల్లలకు ఇష్టమైన కళలు, క్రీడల్లో శిక్షణ ఇప్పించి ప్రోత్సహించాలని సూచిస్తూ నేటి నాట్యోత్సవ పండుగలో నేత్రపర్వంతో మంత్రముగ్ధులను చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ విద్యాశాఖ, నటరాజ్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు జాతీయ నృత్యవేడుకల్లో తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయ నాట్యోత్సవ పండుగ నయనమనోహరంగా జరిగాయి. డా. శ్రవణ్ కుమార్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుర్రా వెంకటేశం విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, ఎస్.ఎన్.చారి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లగిరితో కలిసి తెలంగాణ డ్యాన్స్ కప్-2023 కోసం ఈ నాట్యోత్సవంలో పోటీపడ్డ 15పాఠశాలల చిన్నారుల శాస్త్రీయ, సంప్రదాయ, జానపద నృత్య బృంద ప్రదర్శనల్లో న్యాయనిర్ణేతలచే ఎంపికైన టైటిల్ విన్నర్‌గా కాన్కోర్ షరీన్ స్కూల్; ప్రథమ బహుమతి శ్రీ త్రివేణి హైస్కూల్; ద్వితీయ బహుమతి శ్రీ రామకృష్ణ విద్యానికేతన్, ఎస్ఎంపి స్కూల్స్; తృతీయ బహుమతి వి.ఎస్.ఆర్ స్కూల్‌లకు తెలంగాణ డ్యాన్స్ కప్-2023 అందజేసి ఎంతగానో అభినందించి శుభాశీస్సులందజేశారు.

## కొబ్బరి పువ్వుతో ఇన్ని ఉపయోగాలా..!




**హైదరాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** మన పెద్దలు చెప్పుంటారు. సీజనల్ కాయలు, పండ్లు కచ్చితంగా తినాలని. ఎందుకంటే వాటిలో ఎన్నో ఔషద గుణాలు ఉంటాయి. ఎన్నో రకాల వ్యాధుల్ని నయం చేయగల సామ ర్థ్యం సీజనల్ పండ్లకి మరియు కాయలకు ఉంటుంది. ఆ కోవలోకి వస్తుంది కొబ్బరి పువ్వు. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగు పడుతుంది. ఇవి శరీరంలో కొత్త కణాలు తొద్పడగాయి. రక్తంలో చక్కర స్థాయిని తగ్గించి డయాబెటిస్‌ను నియంత్రిస్తుంది. కిడ్ని స్టోన్స్, థైరాయిడ్ సమస్యలు రాకుండా తోర్పాడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచుతోంది. ముఖం కాంతివంతం చేస్తుంది.మొలకెత్తిన కొబ్బరికాయలో నుండి వచ్చే రుచికరమైన ఈ కొబ్బరి పువ్వు.. నగర శివారు జాతీయ రహదారులపై స్టాల్స్ ఏర్పాటు చేసుకొని అమ్ముతున్నారు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల నుండి నగరానికి తీసుకొచ్చి అమ్ముతున్న ఈ కోనసీమ కొబ్బరి పువ్వు ఒక్కొక్కటీ రూ.40లు నుంచి రూ.80లు వరకు అమ్ముతున్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 8 మందికి నాలుగు రోజుల జైలు

**తార్నాక, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండోసారి పట్టుబడిన 8 మందికి కోర్టు 4 రోజుల జైలుశిక్ష విధించింది. ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కోర్టు కానిస్టేబుల్ బాల శివ కథ నం ప్రకారం.. నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 22 మంది పట్టుబడ్డారు. వీరందరిని 17వ ఎంఎం కోర్టులో ప్రవేశపెట్టగా ఇందులో మొదటి సారి పట్టుబడిన 14 మందికి ఒక్కొక్కరికి రూ.2100 చొప్పున కోర్టు జరిమాన విధించింది.రెండో సారి పట్టుబడిన 8 మందికి రూ.3300 చొప్పున జరిమానాతోపాటు 4 రోజులు జైలుశిక్షను కరారు చేసింది. ఇందులో 18 మంది ద్విచక్రవాహన దారులు ఉండగా ముగ్గురు ఫోర్‌విల్లర్స్ కాగా ఒకరు ఆటో డ్రైవర్ ఉన్నాడు. జైలు శిక్ష పడినవారిని చంచల్‌గూడ్ జైలుకు తరలించారు.

**ఉప్పుబస్తాలు చోరీ**

**ఉప్పల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కిరాణషాపు ముందు ఉంచిన ఉప్పు సంచులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసిన సంఘటన ఉప్పల్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ సత్యనగర్ కాలనీలో ఓ కిరాణషాపు ముందు ఉంచిన ఉప్పు బస్తాలను అర్ధరాత్రి సమయంలో స్కూటిలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఎత్తుకుని వెళ్లారు. బైక్ ఉన్న యువకుడికి యువతి ఏడు ఉప్పు బస్తాలు అందించింది. ఉప్పు దొంగతనం చేస్తున్న దృశ్యాలు సిసి కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఉప్పు దొంగతనం చేస్తున్న ఇద్దరిలో ఒక యువతి కూడా ఉండడం గమన్హారం. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేస్తున్నారు.



ప్రదర్శన ప్రారంభోత్సవంలో డాక్టర్ తరుణ్‌శ్రీధర్, ఎల్.నర్సింహామూర్తి, సుశీల చింతల తదితరులు

## పశువులతో సంబంధం లేకుండా రైతు లేడు

**సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ సభ్యుడు డాక్టర్ తరుణ్‌శ్రీధర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** భారతదేశంలో పశుసంపద సరైన గుర్తింపు నోచుకోలేదని ఇది వ్యవసాయానికి ఉపమితిగానే ఉందని దేశంలోని గ్రామీణప్రాంతాల్లో పశువులతో సంబంధం లేకుండా రైతు లేడని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ సభ్యుడు, ఏహెచ్‌డి మాజీ సెక్రటరీ డాక్టర్ తరుణ్‌శ్రీధర్ అన్నారు. ఈమేరకు హైటెక్స్‌లో ఇండస్ట్రీ ఫోకస్ లైవ్‌స్టాక్, డైరీ, ఫిషరీస్ ట్రేడ్ ఎక్స్‌పో, నాలెడ్జ్ కాన్‌క్లేవ్ ఎల్‌డిఎఫ్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసిన మూడురోజుల ప్రదర్శనను నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.నర్సింహ మూర్తి, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశంలో పశుసంపద గణనీయంగా కలిగి ఉందని ప్రపంచ చేపల ఉత్పత్తిలో ప్రధానమైందన్నారు. అలాగే పాల ఉత్పత్తిలోనూ ముందుందన్నారు. ఇలాంటి ఎక్స్‌పోలు మన బలాన్ని ప్రదర్శించడమే కాకుండా విధివిధానాలు నిర్మించే ప్రభుత్వ అధికారులను మేల్కొలుపుతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఐఈడిఎస్ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, డబ్లువిఆర్ రెడ్డి, వేణు దంతులూరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని రాజకీయంగా బొంద పెడతాం

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ**



ప్యారడైజ్ ఫ్లైఓవర్ సర్కిల్ వద్ద ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

**బేగంపేట, సెప్టెంబరు 21,ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణచేయకుండా, పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పెట్టకుండా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా బొంద పెడతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్‌మాదిగ హెచ్చరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు గురువారం ప్యారడైజ్ ఫ్లైఓవర్ సర్కిల్‌వద్ద ఎమ్మార్పీఎస్‌ఆధ్వర్యంలో ధర్నాకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గోవింద్ నరేష్‌మాదిగ మాట్లాడుతూ బీజేపీ అంటే నమ్మక ద్రోహానికి నయవంచనకు మారుపేరుగా మారిందన్నారు. ముప్పై ఏళ్లుగా మద్దుతు తెలిపి అధికారంలోకి వచ్చాక వర్గీ కరణ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టకపోవడంపై తీవ్ర నిరసనను వ్యక్తం చేసారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకుని రాష్ట్రంలో తిరుగుతారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణాలో 50 లక్షల జనాబా, 10శాతం ఓటు బ్యాంకు ఉన్న మాదిగ, ఉపకులాల ప్రజలను బీజేపీ దూరం చేసుకోవద్దని ఆయన హెచ్చరించారు. ఇక దశలవారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నాలో జేపీ లతామాదిగ, రాగల్ల ఉపేందర్‌మాదిగ, టీ.వీ. నర్సింహమాదిగ, రేణుక మాదిగ, ఇటుక శ్రీకిషన్ మాదిగ, అజీత్ వాల్మీకి, దప్పు మల్లిఖార్జున్, రాందాసుమాదిగ, గణేష్‌మాదిగ, రామకృష్ణమాదిగ, రామారావు శ్రీనివాస్‌మాదిగ, గణేష్‌మాదిగ, మిరియాల నవీన్‌మాదిగ, బండి శ్రీనుమాదిగ, తలారి నారాయణ మాదిగ, శ్యాంసన్‌మాదిగ,బాలుయాదవ్, ఎంఎంఎస్ నేతలు సూరారం సుజాత, పద్మా, భోగి నాగేందర్, వంశీ, నరేందర్, బాలుయాదవ్ పాల్గొన్నారు. ఈ సమయంలో అక్కడకు చేరుకున్న రాంగోపాల్‌పేట ఇన్‌స్పెక్టర్ జి.లింగేశ్వర్ ఆధ్వర్యంలోని పోలీసులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తల మధ్య కొంత తోపులాట జరిగింది. అదుపు లోకి తీసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్య కర్తలను మహంకాళీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# ఇద్దరి ప్రాణాలను బలితీసుకున్న స్పోర్ట్స్ బైక్

**జామై ఉస్మానియా బ్రిడ్జి డివైడర్‌కు ఢీకొని ఓ విద్యార్థి, కారు డ్రైవర్ మృతి**

**తార్నాక, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** ఇటీవల స్పోర్ట్స్ బైక్‌మరణాలు నగరంలో ఎక్కువవుతున్నాయి. వేగంగా బైకులపై వెళుతూ యువకులు ప్రమాదానికి గురై విలువైన ప్రాణాలను పోగుట్టుకొని కటుంబానికి పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు. తాజాగా ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని జామై ఉస్మానియా ఫ్లైఓవర్‌పై స్పోర్ట్స్‌బైక్‌పై ప్రయాణించిన ఇద్దరు డివైడర్‌ను వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవ్ చేసిన విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి ఆసుపత్రికి తీసుకెళ్లుతుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. ఈ విషాదకర సంఘటనతో రెండు కుటుంబాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. ఓ.యూ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం. బోడుప్పల్ సాయిరాంనగర్‌కు చెందిన యశ్వంత్(22) ఎల్‌బీనగర్‌లోని అవినాష్ డిగ్రికళాశాలలో డిగ్రి చదువుతున్నాడు. ఇదే ప్రాంతానికి చెందిన సాయిరాం కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరు స్నేహితులు. రాత్రి రెండు గంటలు దాటిన తరువాత ఖైరతాబాద్ గణేష్‌ను చూడాలనే ఉద్దేశ్యంతో బోడుప్పల్‌నుంచి యశ్వంత్ తన స్పోర్ట్స్ బైక్‌పై తన స్నేహితుడైన సాయిరాం(31)తో కలిసి బయలుదేరారు. వేగంగా ప్రయాణిస్తూ తార్నాకమీదుగా అడిక్‌మెట్ ఫ్లైఓవర్ పై వెళ్లుతున్నారు. వేగాన్ని కంట్రోల్ చేయలేక డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో యశ్వంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న ఓ.యూ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సాయిరాంను ఆసుపత్రికి తరలిస్తుండగా అతను మార్గమధ్యలో మృతి చెందాడు. దీంతో పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి మృత దేహాలను గాంధికి తరలించారు. ఎస్సై కాసి కేసును దర్యాప్తు చేస్తున్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బైరి వెంకటేశం మోచి తదితరులు

## అక్టోబర్ 4న ఎస్సీ ఉపకులాల ఆత్మగౌరవ సభ

### ఎస్సీ,ఉపకులాల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి

**హైదరాబాద్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** అక్టోబర్ 4న జరిగే ఎస్సీ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి పిలుపునిచ్చారు. ఈమేరకు ట్యాంక్‌బండ్‌పై గల అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్ద ఆత్మగౌరవసభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్‌లోని దోబిఘాట్ గ్రౌండ్‌లో జరిగే ఈసభకు ముఖ్యఅతిథిగా అంబేద్కర్ మనువడు ప్రకాశ్ అంబేద్కర్, గౌరవ అతిథిగా కొమరం భీం మనువడు సోనేరావ్‌భీమ్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఎస్సీ ఉపకులాల చరిత్రలో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈసభకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిరగొండ బుచ్చన్న గోసంగి, రాయిల లక్ష్మీ నర్సయ్య చిందు, బక్కూరి పవన్ ద్యావతి, టీ ఎన్ స్వామి మిత అయ్యాల్వర్, డి రంగన్న, తులసీదాస్ గైక్వాడ్ మాంగ్, కురువ బాలరాజు, చంద్రగిరి సత్యనారాయణ, కర్నె రామారావు, టంటం అంబదాస్, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలి

### పద్మశాలి సంఘం గ్రేటర్ అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు



బాపూజీ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న పద్మశాలి సంఘం నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదురించి పోరాడటమే కాకుండా ఏడవ నిజాంపైన బాంబుదాడి చేసి పోరాట ఉద్భృత స్వభావాన్ని వ్యక్తపరిచిన తెలంగాణ ధీశాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి కేంద్రప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని పద్మశాలి సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు అన్నారు. సంఘం అంబర్‌పేట్ నియోజకవర్గం అధ్యక్షుడు వర్కాల కృష్ణ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ 11వ వర్ధంతిని గోల్నాకలోని సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుదర్శన్‌రావు మాట్లాడుతూ మూడు తరాలను ముద్దాడిన మహోన్నత వ్యక్తి కొండ లక్ష్మణ్‌బాపూజీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నో అవకాశాలు వచ్చినా పదవులు చేపట్టకుండా ఆయన పోరాటం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర కోసం చల్లని చలిలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 95 ఏళ్ల వయస్సులో దీక్షకు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఎనుగంటి నరేందర్, ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, కుందెన సత్యనారాయణ, గంగిశెట్టి సత్తయ్య, కోశాధికారి భీమనపల్లి అశోక్, కార్యదర్శి గందమల్ల శ్రీనివాస్, వనం రమణ, సలహాదారు నక్క రమేష్, ఆవుల రాములు, డివిజన్ అధ్యక్షులు పెద్దబొమ్మ దామోదర్, గుర్రం శ్రీనివాస్, చంద్రశేఖర్, సురేందర్, చేనేత వర్గాల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కదేవదాసు తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కార్పొరేటర్ సుచిత్ర



రాంగోపాల్‌పేట డివిజన్‌లో రోడ్లను శుభ్రం చేస్తున్న చీరె సుచిత్ర

**బేగంపేట సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** పరసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం స్వచ్ఛ సురక్షా అభియాన్ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ సుచిత్ర జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులతో కల్సి వీధులను ఊడ్చి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరి పరి సరాలను వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే చెత్త కవర్లను ఎక్కడ బడితే అక్కడ పడవేయవద్దని చెత్త కుండీలలో మాత్రమే వేయాలని సూచించారు.

**మోదీ చిత్రానికి పాలభిషేకం...**

పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ప్రధాని మోదీ చిత్రపటానికి రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్ర ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్ పాల్గొన్నారు.

### అక్కినేని నగదు పురస్కారాల ప్రదానోత్సవం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డుగ్రహీత, పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా డాక్టర్ అక్కినేని నగదు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గాన సభలో 22న నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి పురస్కారాలను అందిస్తారని, లలితాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో యువకళావాహిని అధినేత లంక లక్ష్మినారాయణ, రామరాజు ఫౌండేషన్(గుంటూరు) చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ,గిడుగు రామమూర్తి ఫౌండేషన్ చైర్మన్ గిడుగు కాంతికృష్ణ, కళాపోషకులు ఎస్.రామసుబ్రహ్మణ్యం, ఆదర్శ ఫౌండేషన్ స్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ భోగరాజు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ పురస్కారాలను సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు(సాంస్కృతికరంగం), యు.సుబ్బరాయశర్మ(సినీరంగం), డాక్టర్ వనజా ఉదయ్(నృత్యం), డాక్టర్ రామానుజపురం శ్రీకాంత్(సంగీతం), జ్యోతిరాజ్ భీశెట్టి, టీవీ.యాంకర్ మాధురి తదితరులకు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణకంకణాన్ని వీణారాగ చంద్రిక, రామరాజు, లక్ష్మీశ్రీనివాస్(గుంటూరు) చే వీణాకచేరి ఉంటుందన్నారు. శేషబట్టార్ ఆరోహిశరణ్యచే కూచిపూడి నృత్యం ఉంటుందన్నారు.

### లక్ష్మీగణపతి ఆలయంలో భారీ లడ్డూ సమర్పణ

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లోని శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో మాజీ చైర్మన్ బిఎన్.శ్రీనివాస్‌యాదవ్ స్వామివారి భారీ లడ్డును సమర్పించారు. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చుకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ధర్మకర్తలు రమణమూర్తి, అరుణశ్రీ, స్వరూప, రాజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామివారికి శాస్త్రోక్తంగా అన్నపూజ, హరిద్రా అలంకరణ కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది.



స్వామివారికి లడ్డూ సమర్పిస్తున్న బిఎన్.శ్రీనివాస్‌యాదవ్, చిత్రంలో ముచ్చుకుర్తి ప్రభాకర్ తదితరులు

# కంటోన్మెంట్‌పై సవతి ప్రేమ చూపుతున్న ప్రభుత్వం:రామకృష్ణ

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలపై రాష్ట్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుందని బోర్డు నామినేటెడ్‌సభ్యుడు జె.రామక్రిష్ణ ఆరోపించారు. గురువారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన టీపిటి బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో గత్యంతరంలేక కోర్టును ఆశ్రయించడంతో గత నవంబర్‌లో రూ.46 కోట్లు తెచ్చామన్నారు. అదేవిధంగా మరో రూ. 33 కోట్లను కోర్టు ద్వారానే తెప్పించుకోగలిగామన్నారు. గ్రేటర్‌లో ఉన్న ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గంపై సిఎం కెసిఆర్ సవతి ప్రేమ చూపుతున్నారన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

కంటోన్మెంట్‌లో నివాసంఉంటున్న పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితబంధు, బీసిబంధుల పంపిణీలో అన్యాయం చేస్తుందన్నారు. శ్మశానవాటికల అభివృద్ధిలోనూ అన్యాయం చేస్తుందన్నారు. జిహెచ్‌ఎంసిని ఆదుకోవడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మేయర్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ప్రభుత్వాన్ని నిలదీసి గ్రేటర్‌కు ప్రత్యేక నిధులు విడుదలయ్యే విధంగా ఒత్తిడి తేవాలన్నారు. కంటోన్మెంట్ ప్రజలకు అన్యాయం చేస్తున్న బిఆర్‌ఎస్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో గెలుస్తామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అలాంటి పగటికలలు మానుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్‌పై బిజెపి జెండా ఎగరవేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్, కో-కన్వీనర్ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరిస్తున్న బాసాని పద్మసూర్యప్రకాశ్

### వివేక్‌నగర్ ఆంజనేయస్వామి చైర్మన్‌గా బాసానిసూర్యప్రకాశ్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్‌గా గురువారం బాసాని పద్మా సూర్యప్రకాశ్ బాధ్యతలను చేపట్టారు. ఇప్పటివరకు చైర్మన్‌గా ఉన్న జి.మురళి ప్రసాద్ ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే. ఆలయం ధర్మకర్తగా ఉన్న పద్మాసూర్యప్రకాశ్‌నుచైర్మన్‌గా నియమించారు. ఈసందర్భంగా నూతనంగా చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం బాసానిసూర్యప్రకాశ్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని, దివంగత మురళీ ప్రసాద్ చైర్మన్‌గా ఆయన ఆశయాలకు అనుగుణంగా పాటుపడతానన్నారు. కార్యక్రమంలో ఆలయం ఈవో మాచర్ల దేవనాథం, ధర్మకర్తలు మురికి గణేష్, రమణ, సూర్యప్రకాశ్, ఆలయం ప్రధాన అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కె.వెంకటస్వామి, ఎస్‌బివిఎన్.ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

### నవరాత్రోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

#### బిజెపి నేత జిగ్నేష్ జోషి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** గణపతి నవరాత్రోత్సవాలు ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని బిజెపి రాష్ట్ర నేత జిగ్నేష్ జోషి అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా ఇటువంటి ఉత్సవాలు నిలుస్తా యని అన్నారు. బుధవారం అశోక్‌నగర్‌లోని స్థానిక అశోక్‌నగర్ యూత్ అసోసియేషన్ అధినేత డి.రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద జిగ్నేష్ జోషి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఏ.నర్సింగరావు, కె.ప్రణీత్, కిరణ్ సాయి, ఎస్.సాయినాథ్, పి.సుజిత్ ఎ.వినయ్, పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు. అన్ని విఘ్నాలు తొలగి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

### గణనాధుని మండపాల వద్ద పూజలు నిర్వహించిన వడ్డేపల్లి

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వివిధ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెపిహెచ్‌బి కాలనీ డివిజన్‌లో స్థానిక గజానన యూత్ సభ్యుల ఆధ్వర య్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని గురువారం వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీతంరెడ్డి, లక్ష్మీ, శశి, శ్యామ్, వెంకి, చందు, శివ, జైసన్, ప్రకాష , సాయి, సాంబ, శేషు, గంగాధర్, రాజ రమేష్, స్వామి, ప్రకాష్‌రాజు పాల్గొన్నారు.

### వినాయక మండపాలలో అరికెపూడి గాంధీ పూజలు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాధాపూర్ డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ప్రసాద్, ఇబ్రహీం, కాలనీవాసులు జగదీష్, సత్యనారాయణ, శంకర్‌గౌడ్, అశోక్, వీరేశం, శరనప్ప, రామకృష్ణ, రఘుపతి, శశికళ పాల్గొన్నారు.

### గణనాథుడిని దర్శించుకున్న సీనియర్ నేత కెఎం.ప్రతాప్

**పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** జీడిమెట్ల డివిజన్ పరిధి, కుత్బుల్లాపూర్ గ్రామంలో రాజీవ్‌యూత్ అసోసియేషన్, గార్డెన్‌బస్తీలలో కొలువుదీరిన గణనాథున్ని గురువారం మాజీ డిసిసి అధ్యక్షులు, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కెఎం.ప్రతాప్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను శాంతియుతంగా జరపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నక్క ప్రకాశ్, ఉప్పల హరివేణుగోపాల్, నర్సింగరావు, సత్యనారాయణ, అనిల్‌కుమార్, శ్రీరామ్, భాస్కర్, ముస్తాఫా, కృష్ణ, శ్రీకాంత్‌గౌడ్, సతీష్, నాగరాజ్, సునీల్, సాయి, మధు, ఫణింద్ర, సురేష్, నవీన్‌రెడ్డి, గౌరీష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలందుకుంటున్న ఏకదంతుడు

**నార్సింగి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని వినాయక మండపాలు నిత్యం భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యాన్నదానాలలో వందలాది మంది భక్తజనం పాల్గొంటూ స్వామి వారి కరుణా,కటాక్షాలకు పాత్రులవుతున్నారు. మండప నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తితో కొలిచిన భక్తులకు ఎలాంటి విఘ్నాలు రాకుండా విజయాలను కట్టబెట్టే వినాయకుడికి ఏటాటే భక్తజనం పోటెత్తుతున్నారు. గల్లిగల్లీలో గణపతి మండపాలు ఏర్పాటు చేసి యువతరం ఆధ్యాత్మిక సంద్రంలో మునిగితేలుతున్నారు. ఆధునిక పోకడలకన్నా ఆధ్యాత్మిక పోకడలే మనశ్శాంతి, ఆయుస్సును పెంచుతాయని యువతరం గాఢంగా విశ్వసిస్తున్నారు. వినాయక మండపాల వద్ద ఏర్పాట్లు చేయడం, పూజలు చేయడం, నిమజ్జనోత్సవాలు చేయడం ఇలా ఏ కార్యంలో చూసినా యువతరమే ముందుంటుంది. గ్రామాలన్నీ గణపతి పూజలతో మారుమ్రోగుతున్నాయి. వయోజనులు, పుర ప్రముఖులంతా భజనలు చేస్తూ పూర్వపు రోజులను గుర్తుకు తెస్తున్నారు. మొత్తంమ్మీద గణపతి నవరాత్రులు అందరిని భక్తిసాగరంలో ముంచెత్తుతున్నాయి.



ఎమ్మెల్సీ కవితను సత్కరిస్తున్న కార్పోరేటర్ రోజాదేవి

### మహిళా బిల్లుపై ఎమ్మెల్సీ కవితకు అభినందనలు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మహిళా బిల్లు కోసం పోరాడి విజయం సాధించి కేంద్ర ప్రభుత్వం బిల్లు పెట్టే విధంగా చేసి పార్లమెంట్‌లో ఆమోదించిన సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. గురువారం ఎమ్మెల్సీ కవిత నివాసంలో చందానగర్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి మాధవరం రోజాదేవి రంగారావు శుభాకాంక్షలు తెలియజేశారు.

### పాపిరెడ్డినగర్‌లో బిజెపి భరోసా యాత్ర



బిజెపి శ్రేణులతో కలిసి పాదయాత్ర చేస్తున్న రవీంద్రరావు

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్, ప్రగతినగర్ నుండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీంద్రరావు ఆధ్వర్యంలో మార్పు కోసం పాదయాత్ర గురువారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన పాదయాత్ర వివిధ బస్తీలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్రరావు మాట్లాడుతూ ప్రజలలో ఎక్కడ చూసిన అధికార పార్టీపైన తీవ్ర వ్యతిరేకత కనబడుతుందని ముఖ్యంగా మహిళలైతే తీవ్ర అసహనంతో కనబడుతున్నారని అన్నారు. కేవలం బిఆర్‌ఎస్ పార్టీ మాటలకే పరిమితమైంది తప్పా చేతులకు కాదని మహిళలు మాట్లాడుకోవడం గమనార్హం అన్నారు. పార్లమెంట్‌లో నరేంద్రమోడీ నాయకత్వంలో చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించి బిల్లును ఆమోదం చేపిస్తే రాష్ట్రంలో కవిత హద్దుమీరి నా వల్లనే సాధ్యమైంది అని మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత మొదటగా 119 నియోజకవర్గాల్లో 33శాతం మహిళలకు సీట్లు కేటాయించి మాట్లాడని ఎద్దేవా చేశారు. మహిళా రిజర్వేషన్ పట్ల దేశ ప్రజలందరూ నరేంద్రమోడీకి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలపడం చాలా సంతోషకరమైనదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి, బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్, వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత, వైస్‌ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మాధురి, జనరల్ సెక్రటరీ అరుణ, ట్రెజరర్ ఉమ, రేణుక, సంధ్య, కవిత, లక్ష్మీ, కావ్య, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, సుబ్బారావు, కుమారచారి, సాయి, అనిల్, దుర్గ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు పనులు పరిశీలించిన బండ్లగూడ కార్పొరేషన్ మేయర్

**నార్సింగి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ నుంచి దర్గా కలిస్కాన్ వరకు వేస్తున్న రోడ్డు పనులను గురువారం మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పరిశీలించారు. కమీషనర్ శరత్‌చంద్ర, డీఇ యాదయ్యలతో కలిసి వెళ్లి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మేయర్ మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని, కుల,మత,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రోడ్డు మధ్యలోకి వస్తున్న విద్యుత్ స్థంభాలను తొలగించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. విల్లాలు, ఇళ్లకు భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్లను త్వరగా వేసుకోవాలని, రోడ్డు వేశాక తవ్వేందుకు అనుమతివ్వమని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులమంతా కలిసి సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవడం వల్లే అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నాయకత్వంలో బండ్లగూడ కార్పోరేషన్ రాజధాని హైదరాబాద్ నగరానికి దీటుగా అభివృద్ధి చెందుతుందని మేయర్ మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



రోడ్డు పనులు పరిశీలిస్తున్న బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

# రాజకీయ కక్షలను తమపై రుద్దడం భావ్యం కాదు

**అల్వాల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** రాజకీయ కక్షలను తమపై రుద్దడం భావ్యం కాదని అల్వాల్ రాక్‌ల్యాండ్ ఎవెన్యూ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కాలనీకి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాక్‌వేవ్ ల్యాండ్ ఎవెన్యూలో ఎమ్మెల్యే అనుచరులు అక్రమణలకు పాల్పడ్డారనే కారణంచూపి బిజెవైఎం జాతీయ కోశాధికారి సాయిప్రసాద్, అతని అనుచరులు ఇటీవల దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేతో పాటుగా సోదరుడిపై ఆరోపణలు చేయడం జరిగింది. ప్రైవేటు ఆస్తులుపై దాడులు చేశారంటూ సాయిప్రసాద్ అతని అనుచరులపై ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. న్యాయపరంగా అన్నీ సరిచూసుకున్న తరువాత తాము ప్లాట్లు కొనుగోలు చేశామని అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. వివాదాలు ఉంటే న్యాయపరంగా ఎదుర్కోవాలని దాడులు చేయడం ఏమిటన్నారు. పది సంవత్సరాలుగా లేని వివాదం నేడు ఎందుకు తెరపైకి వచ్చిందో అర్థం కాకుండా ఉందన్నారు. కాలనీలో 250 ప్లాట్లు ఉండగా వాటిలో డబ్బై శాతానికిపైగా ఇళ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. జిహెచ్‌ఎంసి ఇంటి నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్న విషయం మరువరాదన్నారు. న్యాయపరమైన చిక్కులు ఉంటే అనుమతులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. సర్వే నెంబర్లు 22, 23 పరిధిలోని భూమిలో ఎటువంటి వివాదాలు లేవన్నారు. ఈనెల 13వ తేదీన ర్యాలీగా వచ్చిన సాయిప్రసాద్ కాలనీకి చెందిన సెక్యూరిటీ గది ఇతర ఆస్తులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. ఏ హక్కుతో ఆయన జెసిబిని తమ గేటు వద్దకు తీసువచ్చాడన్నారు. రాజకీయ కోణంలో ఈ డ్రామా జరిగిందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు తమ కాలనీకి ఏమి ఎటువంటి సంబందం లేదన్నారు. ఆయన పేరును తెరపైకి తీసుకురావడం సమంజసం కాదని తెలిపారు. రాజకీయాలులోకి తమ కాలనీని లాగవద్దని ఆయన కోరారు.



మాట్లాడుతున్న రాక్ ల్యాండ్ ఎవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

### పేదలకు సొంత ఇల్లు కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

#### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** పేదలకు సొంత ఇంటి కల సాకారం చేయటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. రెండవ విడత డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో భాగంగా గురువారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులను ఆయన ఎన్టీఆర్ స్టేడియం నుండి ప్రత్యేక బస్సులలో జవహర్ నగర్‌కు పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనేత ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

### మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : శ్రీగణేష్

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని ఎస్‌జిఎఫ్ అధినేత ఎన్.శ్రీగణేష్ అన్నారు. గణేష్ నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని గురువారం కంటోన్మెంట్‌లోని బోయిన్‌పల్లి, బాపూజీనగర్, పికెట్ ప్రాంతాల్లోని పలు గణేష్ మండపాల్లో పూజలు జరిపి అన్నదాన నిర్వహించారు.

### బోయన్‌పల్లిలో అన్నదానం

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని బోయిన్‌పల్లి చౌరస్తాలో రాణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### విఘ్నేశ్వరున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరతాయి : మద్దెర్ల

**అడ్డగుట్ట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** విఘ్నేశ్వరుడిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరతాయని బిజెపి నాయకుడు మద్దెర్ల శ్యామ్‌సుందర్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అడ్డగుట్టలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డగుట్టకు చెందిన బిజెపి నాయకులు గెల్లు దయ్‌యాదవ్, మహేశ్‌గౌడ్, సాయిబాబా, నరేందర్ పాల్గొన్నారు.

### గణనాధుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి

**అల్వాల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** గోల్నాక శ్రీవెంకటేశ్వర పార్కులో కొలువు తీరిన గణనాధుడిని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సందర్శించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలులో పాల్గొన్న ఆయనకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్ నాథ్, మాజీ కౌన్సిలర్ సివై రాజు ఇతరులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాల వద్ద అన్నదానం

**బేగంపేట సెప్టెంబరు 21,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలపై వినాయకుని ఆశీస్సులు ఉండాలిని ఎంసీఆర్‌ఎఫ్ చైర్మన్, టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి కోరుకున్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని గణేష్ మండపాలను మర్రి ఆదిత్యారెడ్డి సందర్శించి వినాయకునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్యారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వహకులు ఆదిత్యాను ఘనంగా సత్కరించారు. పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విఠల్, శైలేష్‌గౌడ్, రమణ, నజీర్(అడ్డూ), శంకర్‌గౌడ్, మనోజ్, శ్రీను పాల్గొన్నారు.

### వినియోగదారుల నమ్మకమే వ్యాపారాభివృద్ధి : ఎమ్మెల్యే

**నేరేడ్‌మెట్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** వినియోగదారుల నమ్మకమే వ్యాపారాభివృద్ధికి మెట్టు అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరెడ్‌మెట్ డివిజన్ నేరెడ్‌మెట్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన బలగం రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో అభివృద్ధి సాధించాలంటే వినియోగదారుల నమ్మకమే బలమన్నారు. నాణ్యమైన రుచులను అందించినప్పుడే వినియోగదారులకు నమ్మకం పెరుగుతుందన్నారు. వ్యాపారాభివృద్ధిలో విజయం సాధించాలంటే తగిన అనుభవం తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### లంబోదరుడికి ప్రత్యేక పూజలు

**నేరెడ్‌మెట్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** లంబోదరుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే అన్ని విజయాలే వరిస్తాయని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బుగ్గ ఉపేందర్ పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన మూడవ రోజు కుటుంబ సభ్యులతో కలసి కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే వరాలు నెరవేరుతాయన్నారు.

### పర్యావరణాన్ని కాపాడుకుంటూ పచ్చదనాన్ని పరిరక్షించుకోవాలి

**చిక్కడపల్లి సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** యువత పర్యావరణాన్ని కాపాడుకుంటూ పచ్చదనాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరంఉందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాల డైరెక్టర్ రిషికాంత్ వివరించారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఎన్‌ఎస్ఎస్ విభాగం యూనిట్ 1, 2,3 ప్రొగ్రామ్ ఆఫీసర్స్, ఎన్‌ఎస్ఎస్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భవానీ, డైరెక్టర్ రిషికాంత్, ఏఓ కిరణ్, ఎన్‌ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్స్, వాలంటీర్‌లు పాల్గొన్నారు. ఎన్‌ఎస్ఎస్ విభాగాల అధికారులు కళాశాల లోపల, వెలుపల ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇక నుంచి ప్రతి శనివారం పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

### రెండోవ దశ 500 డబుల్ రూంలు ఇళ్లు పంపిణీ

**హైదరాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణి కార్యక్రమం రెండోవ దశలో భాగంగా గురువారం అంబర్‌పేట నియోజకవర్గంకు చెందిన మరో 500 మంది లబ్ధిదారులకు డిప్యూటి స్పికర్ టి.పద్మారావుగౌడ్‌తో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రతాపసింగారంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ దేశంలో పేదల పాలిట అత్యంత పెన్నిధిలాగా కెసిఆర్ మారారని, ఒక ప్రక్కన ప్రజల సంక్షేమంతో పాటుగా ఇళ్ళులేని పేదలకు సమాజంలో గౌరవంగా జీవించేందుకు డబుల్ బెడ్‌రూంలు అందిస్తున్నారని చెప్పారు. కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ద్వారా పేదలకు శాశ్వత ఆస్తిని అందిస్తున్న కెసిఆర్ ఎప్పటికి వారి గుండెల్లో ఉంటారని చెప్పారు. ఏలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా లాటరీ విదానం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ళు అందిస్తూ దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందన్నారు. మొదటి దశలో 500మందికి, రెండో దశలో నేడు మరో 500 మందికి మొత్తం 1000 మంది లబ్ధిదారులకు ఇళ్ళు అందజేశామన్నారు. రాబోయే రోజుల్లో మరింత మందికి ఇళ్ళు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇళ్ళు పొందిన లబ్ధిదారులు సిఎం, ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారలు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణి చేస్తున్న పద్మారావుగౌడ్, కాలేరు వెంకటేష్

## వారంటీ అయిపోయిన కాంగ్రెస్ గ్యారంటీ ఇస్తుందా: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** వారంటీ అయిపోయిన కాంగ్రెస్ పార్టీ, గ్యారంటీ స్కీములతో ప్రజలను వంచించేందుకు ప్రణాళికలు రచిస్తోందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విమర్శించారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని హోటల్ మినర్వలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 శాతం కమీషన్ తీసుకుంటుందన్న ఆవేదనతో కర్ణాటక ప్రజలు బీజేపీని ఓడించి కాంగ్రెసు పార్టీకి అధికారం కట్టపెట్టారని అన్ని రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ అందివచ్చిన అవకాశంగా 50 శాతం కమీషన్ తీసుకుంటోందని ఆరోపించారు. అవినీతిలో కాంగ్రెస్, బీజేపీలు ఒకదానిపై మరొకటి పోటీ పడుతున్నాయని, ఒక్క బీఆర్ఎస్ మాత్రమే అభివృద్ధికోసం ఆరాట పడుతోందన్నారు. ఇంటింటికి మంచినీరు, రైతుబంధు వంటి అనేక పథకాలను అమలు చేయడం ద్వారా మూడోసారి అధికారంలోకి రాబోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, చెరుకు సంగీతప్రశాంత్‌గౌడ్, జీవి. సాగర్‌రెడ్డి, జిట్టా రాజశేఖరరెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, భవానీప్రవీణ్‌కుమార్, పద్మానాయక్, తిరుమలరెడ్డి, వెంకటేశ్వరరావు, బిచ్చనేపల్లి వెంకటేశ్వరరావు, తులసీదాస్, ఉదయ్‌గౌడ్, గజ్జల మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన


నగర సంకీర్తనలో పాల్గొన్న కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** భాగ్యనగరంలోని పురాతనమైన ఆలయాల్లో ఒకటైన సీతారాంబాగ్ శ్రీరామ దేవస్థానంలో లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 15నుంచి నవంబరు 27వ తేదివరకు 45రోజులపాటు నిర్వహించే మహాయజ్ఞాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సైదాబాద్ డివిజన్ ఎపిఎయు కాలనీ, తిరుమలహిల్స్, వెంకటేశ్వర కాలనీలలో నగర సంకీర్తనను నిర్వహించారు. కార్యక్రమంలో యాగ నిర్వాహకులు, లతామా ఫౌండేషన్ ట్రస్టీ కొంపెల్ల మాధవిలత పాల్గొన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సును, ప్రపంచశాంతిని కాంక్షిస్తూ, మత సామరస్యం కాపాడబడాలని, భాగ్యనగర పురోభివృద్ధిని కోరుకుంటూ సనాతన ధర్మ సాంప్రదయాలకు అనుగుణంగా 45 రోజుల పాటు భారత భాగ్య సమృద్ధి యజ్ఞం పేరుతో ఈ మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యజ్ఞంలో బాగంగా 36 రకాల వైదిక విదులు, 12 రకాల కళ్యాణాలతో పాటు వివిధ హోమాలు చేయబడుతాయని యాగ నిర్వాహకులు మాధవిలత తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, రమేష్‌రాజు, రామకృష్ణ, యమన్‌సింగ్, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్, కృష్ణమనోహర్, ఫణిదర్, ప్రమోద్‌కుమార్, శ్రద్ధానంద్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునః నిర్మాణానికి బిఎల్ఆర్ చేయూత


ఆలయ నిర్మాణానికి అర్థిక సహాయం అందజేస్తున్న బిఎల్ఆర్ ట్రస్ట్ నేతలు

**రామంతాపూర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని నల్ల పోచమ్మ ఆలయ పునః నిర్మాణానికి ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. ఈ మేరకు గురువారం బిఆర్ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా రూ.లక్ష అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హబ్సిగూడ రాంరెడ్డినగర్‌లోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి సర్వంగా సుందరంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందజేస్తున్నామని తెలిపారు. ఆలయ కమిటి సభ్యులకు బిఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు సత్యనారాయణ, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి వెంకన్న, నేతలు లక్ష్మణ్, మల్లేష్, శివ, కృష్ణ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు డా.బి.వి.చారి, సోమిరెడ్డి, యాదమ్మ, అశోక్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సబితారెడ్డి వల్లే ప్రజలకు సంక్షేమ ఫలాలు:

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషి వల్లే మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కార్పొరేటర్ జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌కు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు కార్పొరేటర్ ఆధ్వర్యంలో మంత్రి చేతులమీదుగా చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సబితారెడ్డి చొరవతో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలందుతున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం చేస్తున్న మంత్రికి మహిళలు అండగా నిలబడాలని ఆమె కోరారు.

## ఉప్పల్‌లో మండపాల వద్ద రజితరెడ్డి పూజలు

**ఉప్పల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద గురువారం స్థానిక కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. ఉప్పల్ సూర్యనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద వినాయక మండపం వద్ద ఆమె పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు జెట్ట సుధాకర్, నాగుల ప్రభాకర్,మేకల వెంకట్‌రెడ్డి, మల్లేష్, ప్రసాద్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన

**తుర్కయంజాల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తుర్కయంజాల్ మున్సిపల్ టిడిపి అధ్యక్షులు రావుల వీరేశం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబుకు మద్దతు తెలుపుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రవీందర్, అబ్దుల్లాపూర్ మండల అధ్యక్షులు బాల బ్రహ్మాచారి మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును బేషరతగా విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రాణి, మురళి గౌడ్, రంగారెడ్డి గడ్డం దాసు, వెంకటేష్ గౌడ్, కొండ్రు నర్సింహ, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ నారాయణలో ప్రపంచ శాంతి దినోత్సవం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మీర్‌పేట్‌లోని నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో గురువారం అంతర్జాతీయ ప్రపంచ శాంతి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎజిఎం రవీ ంద్రబాబు ప్రపంచ శాంతి గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ బాబ్జి మాట్లాడుతూ ప్రపంచ శాంతితోనే మానవాళి మనుగడ ఉంటుందని అన్నారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఓ మాధవి, ఎడి రాజేందర్, వివిలు ధరణి, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బలాల


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గంలో వేగవంతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే అహ్మద్ బలల పేర్కొన్నారు. మూసారంబాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్ మహ్మద్ అస్లాం, అధికారులు ప్రదీప్, శృతి, నాయకులు బొక్క మధుసూదన్‌రెడ్డి, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఏసిపి సైదయ్య


గల్లీకా గణేష్‌ను దర్శించుకున్న ఏసీపీ సైదయ్య, చిత్రంలో రాజేందర్‌యాదవ్

**తార్నాక, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఉన్న గణేష్ మండపాలను ఈస్ట్‌జోన్ ఓ.యూ డివిజన్ ఏసీపీ సైదయ్య సందర్శించారు. తార్నాక నాగార్జుననగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ర్యాల రాజేందర్ యాదవ్ ఆహ్వానంమేరకు స్థానికంగా ఏర్పాటు చేసిన గల్లీకా గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గణనాదుడిని ఏసీపీ సైదయ్య దర్శించుకుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రశాంతవాతావరణంలో భక్తి శ్రద్దలతో వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాజేందర్ యాదవ్, మండప నిర్వాహకులు ఏసీపీ సైదయ్యను ఘనంగా శాలువాకప్పి సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు శివ, విక్రమ్, రాకేష్, సాయి,చందు, సురేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులకు శంకుస్థాపనలు సిగ్గుచేటు

**హయత్‌నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఓడిపోతాననే భయంతోనే ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి హడావుడి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి విమర్శించారు. పెద్దఅంబర్‌పేట నుంచి కోహెడ వెళ్లేదారిలోని చాకరివాగు వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ విషయమై చాకరివాగు వద్ద కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ... 2020లో రోడ్డు వరదలకు కొట్టుకు పోగా... ఏడాది తరువాత దానిపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. పనులు ప్రారంభించినా ఇప్పటికీ అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. అలాంటి పనులకు ఇప్పుడు శంకుస్థాపన అంటూ బోర్డు ఏర్పాటు చేయడం ఏమిటన్నారు. ఇక మున్సిపాలిటీ, మండల పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్న హెచ్‌ఎండీఏ స్థానికులకు డబల్‌బెడ్‌రూంల కేటాయింపులో 10శాతంమాత్రమే కేటాయించడం దారుణమన్నారు. స్థానికులకు 50 శాతం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాచేయని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు చామ విజయశేఖర్‌రెడ్డి, పసుల రాజేందర్, జయశ్రీరాజు, బొర్రసురేష్, కొండల్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఎన్‌సిడి రోగుల గుర్తింపునకు శిక్షణ

**ఉప్పల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఎన్‌సిడి వ్యాధులపై అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డిఇఓలకు గురువారం ఉప్పల్ ఆరోగ్య కేంద్రంలో జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌సిడి అప్లికేషన్ గురించి ప్రయోగాత్మకంగా శిక్షణ అందించినట్లు తెలిపారు. డిప్యూటి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తదితరులకు నాన్ కమ్యూనికేబుల్ డిసిజ్, స్టేట్ లెవల్ ట్రైనర్, డిడిఎం తదితర వాటిపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. హైబిపి, మధుమోహం, నోటి కాన్సర్, గర్భాశయ కాన్సర్, రొమ్ము కాన్సర్ తదితర వ్యాధుల గురించి 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరిని గుర్తించేందుకు సర్వేచేస్తున్నామని తెలిపారు. ఎన్‌సిడి నమోదు, స్క్రీనింగ్ డేటాను అప్‌లోడ్ చేసేందుకు ల్యాబ్ వినియోగంలో అప్లికేషన్ సహాయ పడుతుందన్నారు. కాన్సర్, మధుమేహం, కార్డియోవాస్కులర్ డిసీజ్, స్ట్రోక్ నివారణ, నియంత్రణ కోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటి వైద్యాధికారి డా.నారాయణరావు, డా.రఘునాధస్వామి, డిడిఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నగర మోగనుంది కలిసి పని చేద్దాం

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** ఎన్నికల నగారా త్వరలో మోగనుందని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరముందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి మూడవ సారి కేసీఆర్‌ను సిఎంను చేయాలన్నారు. నాయకుల మధ్య ఉన్న విభేదాలు పూర్తిగా తొలగిపోయాయన్నారు. ఇంటింటి పాదయాత్ర నిర్వహించి పార్టీ అభివృద్ధిని ప్రచారం చేయాలన్నారు. నియోజకవర్గంలో దశాబ్దాలుగా ఉన్న సమస్యలు, పండ్ల మార్కెట్ తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించామని భారీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. దసరా రోజు సిఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటిస్తారని తెలిపారు. ఎల్బీనగర్‌లో బిఆర్ఎస్ జండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ అభివృద్ధి సుధీర్‌రెడ్డితోనే సాధ్యం అవుతుందన్నారు. పార్టీ విజయం కోసం నాయకులు,కార్యకర్తలు ముందడుగు వేస్తామన్నారు. ఈ సమావేశంలో కొప్పుల విటల్‌రెడ్డి, జివి.సాగర్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి గజ్జల మధుసూదన్‌రెడ్డి, మహేష్‌యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, పవన్, నాగలక్ష్మి, యాదగిరిముదిరాజ్, నర్సిరెడ్డి, సంతోష్‌యాదవ్, చిన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులకు లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాస కాలనీ, వెంకటేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథులను డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి నాయకులు పవన్‌రెడ్డి, దుర్గ ప్రసాద్, చిత్రాంజన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో రక్తదాన శిబిరం

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీషిరిడి సాయిబాబా సంస్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నాంపల్లి ఏరియా ఆసుపత్రి బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు రక్త శిబిరం నిర్వహించినట్లు దేవాలయం ఛైర్మన్ గుండా మల్లయ్యగుప్తా తెలిపారు. ఆపదలో ఉన్న వారికి వారిని ఆదుకునేందుకు రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. శిబిరంలో రక్తదానం చేసిన వారికి నిర్ధారిత పత్రము అందజేశామని అల్పాహారము పంపిణీ చేశామన్నారు.

## కెసిఆర్‌కు అండగా ఉండి బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి


సబితారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్న సిఎం కెసిఆర్‌కు అండగా ఉండి మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 10వడివిజన్ కుర్మల్‌గూడ వాదే-ఎ-సనాకు చెందిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గురువారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సబితారెడ్డి వారికి గులాబి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణలో కెసిఆర్ అమలు చేస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధిచేస్తున్న సబితారెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్, టేకుల చిన్న మల్లారెడ్డి, కందికంటి అశోక్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి: రాష్ట్ర అధ్యక్షుడు రాఘవాచారి


మంత్రి హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాఘవాచారి

**సైదాబాద్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి, ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామిల ఆధ్వర్యంలో 33 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గురువారం మంత్రి హరీష్‌రావును కలిసి రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తమిళనాడు తరహాలో తెలంగాణాలో స్వర్ణకార బోర్డును ఏర్పాటు చేయాలని, ఉచితంగా విద్య, వైద్యం అందించాలని వారు మంత్రిని కోరారు. జిఒ నెం.272ను సవరించి అమలు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన స్వర్ణకారులకు పెన్షన్‌ను ఇవ్వాలని, పుస్తె మెట్టెలు, ప్రధాన ఉంగరం వంటి వాటిని స్వర్ణకారులే చేసే విధంగా ప్రభుత్వం జిఒ విడుదల చేయాలని, పనులులేక ఆత్మహత్యలకు పాల్పడిన స్వర్ణకారుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి కెసిఆర్‌తో ముఖాముఖి ఏర్పాటు చేయించాలని వారు మంత్రిని కోరారు. తమ సమస్యలు పరిష్కారం కాకుంటే అక్టోబరు చివరి వారంలో స్వర్ణకారుల సింహగర్జన ఏర్పాటు చేస్తామని రాఘవాచారి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కల చంద్రశేఖర్, గ్రేటర్ నాయకులు రామదాసు లక్ష్మణాచారి, రవి, ప్రశాంత్, సతీష్‌చారి, రాజమౌళిచారి తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరుడికి బుగ్గ ఉపేందర్ పూజలు


గణపతికి పూజలు చేసిన అనంతరం కుటుంబ సభ్యులతో బుగ్గ ఉపేందర్..

**నేరెడ్‌మెట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** లంబోదరుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే అన్ని విజయాలే వరిస్తాయని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బుగ్గ ఉపేందర్ పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన కుటుంబ సభ్యులతో కలసి కాలనీఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే వరాలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత బిల్లు గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు : బిజెపి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** మహిళా సాధికారిత గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన బిజెపి మహిళా కార్పొరేటర్లు, నాయకురాళ్ళ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ సర్కిల్‌లో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హాజరైన వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్, కవితల వల్ల మహిళా బిల్లు ఆమోదం కాలేదనీ ప్రధాని మోడీ చిత్తశుద్ధితో వ్యవహరించడం వల్ల బిల్లు ఆమోదమైందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనితారాణి ప్రభాకర్, జెనిగె పద్మా అయిలయ్య యాదవ్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, రామోజీ అమిత శ్రీశైలంచారి, నాయకురాళ్లు నివేదిత, కావ్యలతో పాటు ఏనుగు రాంరెడ్డి, రేసు నర్సింహారెడ్డి, చిత్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన భవనానికి రూ. 10 లక్షలు మంజూరు : ఎమ్మెల్యే మంచిరెడ్డి


ఎమ్మెల్యే మంచిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న కురుమ సంఘం నాయకులు

**తుర్కయంజాల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కురుమ సంఘం నాయకులు జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. కురుమ సంఘం నాయకులు సంఘం నూతన భవనం గురించి అడగడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి రూ. 10 లక్షలు మంజూరు చేసారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఎమ్మెల్యే మంచిరెడ్డికి, డిసిసిబి వైస్ చైర్మన్ సత్తయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండా ధనరాజ్, గుండా నరసింహ, శివకుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం...

### మంత్రులు మహమూద్ అలీ, మహేందర్‌రెడ్డితో కలిసి డబుల్ బెడ్‌రూంలను ప్రారంభించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి


డబుల్‌బెడ్‌రూంల ప్రారంభోత్సవంలో మంత్రి మహమూద్ అలీ, మంచిరెడ్డి

**హయత్‌నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** గూడులేని నిరుపేదలకు సొంతిటి కళను నెరవేర్చడం ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి అండగా నిలిచాడని మంత్రులు మహమూద్‌అలీ, మహేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తట్టిఅన్నారం గ్రామపరిధిలో నిర్మించిన 1268 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను, కుంట్లూర్ గ్రామపరిధి హత్తిగూడలో నిర్మించిన 432 ఇళ్లను వారు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా ఎన్నికల్లో, ఎన్నికల తరువాత ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయడం కేసీఆర్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తెలిపారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో ప్రధానమైన డ్రైనేజీ ట్రంక్‌లైన్ సమస్యను సైతం త్వరలోనే శాశ్వతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్‌చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి, పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు సిద్దంకి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యమకారులు రామరాజు తదితరులు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని 1969 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు చక్రహరి రామరాజు డిమాండ్ చేసారు. వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో గురువారం ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ 1969లో రాష్ట్ర సాధనకోసం తమ విద్యా సంవత్సరాన్ని కోల్పోయామన్నారు. ఎన్నో నిర్బంధాలను అధిగమించామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ సమరయోధులుగా తమను గుర్తించి గౌరవ ప్రదమైన పెన్షన్, ఉచిత వైద్యం, గృహవసతి, ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. లేనిఎడల అక్టోబర్ మొదటి వారంలో ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ముఖ్యులతోపాటు వనం చంద్రమౌళి, సంతోష్‌రెడ్డి, చంద్రారెడ్డి, కొండస్వామి, రాధాకృష్ణ, సీతారాంరెడ్డి, సివంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి


గణపతికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని కృష్ణతులసినగర్, తీగలగూడ, సంజీవయ్యనగర్ తదితర ప్రాంతాల్లో యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళి, ప్రవీణ్, యాదగిరి సురేందర్, శంకర్, అంబాబాయ్, సాయిచంద్, క్రాంతి, బాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మలక్‌పేటలో..** మలక్‌పేట మున్సిపల్ కాలనీలోని సాయిబాబా ఆలయంవద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి ఆలయ ఛైర్మన్ వేమూరి కోటేశ్వరరావు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెగిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, ద్వారకానాథ్, కె.రఘు తదితరులు పాల్గొన్నారు

**సాయిగణేష్‌భవన్‌వద్ద...** ఓల్డ్ మలక్‌పేట సాయిగణేష్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడివద్ద ఉత్సవ కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్, బిజెపి గ్రేటర్ కార్యదర్శి చౌకి రాజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌకి రేవంత్, చౌకి విజయ్‌కుమార్, రాజేష్, జాన్‌పవన్‌కుమార్, నర్సింహ్మా, నాగమణి, ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్‌లో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలి: చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో మాదిరిగానే మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రజలకు రోజు విడిచి రోజు కృష్ణా నీటిని సరఫరా చేయించాలని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన గురువారం పార్టీ నాయకులతో కలిసి కమీషనర్ వాణికి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుండడం వల్ల ప్రజలకు తాగు నీటి సమస్యలు ఉన్నాయనీ ఈ నేపథ్యంలో నగరంలో మాదిరిగా రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి, దేవగోని కృష్ణ, సిద్దాల శ్రీశైలం, కీసర యాదిరెడ్డి, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, నిమ్మల వెంకటేశ్‌గౌడ్, ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, పద్మశ్రీ, అరుణ, శేఖర్‌రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి : పున్న గణేష్ నేత

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, తెలంగాణ అభినవ గాంధీ కొండ లక్ష్మణ్ బాపూజీ రాజకీయాలకే వన్నెతెచ్చాడని ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్న గణేష్‌నేత పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్‌కాలనీ చౌరస్తాలో మాజీ మంత్రి, ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా పున్న గణేష్‌నేత ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గణేష్‌నేత మాట్లాడుతూ 1969లో తెలంగాణ కోసం మంత్రి పదవీ వదులుకొని స్వరాష్ట్రం కోసం పరితపించిన తొలితరం ఉద్యమకారుడు, న్యాయవాది అని కొనియాడారు. తెలంగాణలో ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్‌బాపూజీ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధు, తల్లాటి రమేష్‌నేత, ఎన్ఎస్‌యుఐ శివ, పున్న రమేష్, జెల్ల జగన్నాథం, సంగం రమేశ్, ఇడం భాస్కర్, ఇడం నర్సింహ, గంజి రాములు, పున్న కృష్ణయ్య, చిలువేరు క్రిష్ణ, సూరేపల్లి కృష్ణయ్య, శశికుమార్, ధనుంజయ్, పావని పాండు, చీలువేరు మహేందర్, పెద్దవుర సైదులు, బొడ్డుపల్లి మహేందర్, సాయి, సంతోష్, జహంగీర్, రాజు నాయక్, ప్రేమ్, భాలూ పాల్గొన్నారు.